# దర్యాప్తుపై 'ముద్ర'కు సీఐడి వెనకడుగు !

పై క్యాప్షన్‌తో 20-04-2022న సాక్షి దినపత్రికలో తెలంగాణ రాష్ట్రంనందు ముద్ర అగ్రికల్చర్ & స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీస్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ గురించి ఓ కథనం ప్రచురించారు. సీఐడి ఏం ఖర్మ ? సీబీఐద్వారానే విచారణ జరగాలని నేనే కేంద్ర ప్రభుత్వానికి పలు విజ్ఞాపన పత్రాలు పంపించాను. సీబీఐ అధికారులు నా అభ్యర్థనను పరిశీలించడమే కాకుండా కొంతమేర ప్రాథమిక సమాచారాన్ని అనధికారికంగా సేకరించారు. ఈ సొసైటీ ఉమ్మడి ఆస్తి. ఇందులో వున్న బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, జోనల్ మేనేజర్లు, సలహాదారులు, ఇతర ఉద్యోగులు అందరూ బాధ్యత వహించాలి. ఇది కో-ఆపరేటివ్ యాక్ట్ నిబంధన. లాభాలు వచ్చినప్పుడు అందరూ పంచుకున్నట్లుగా.. నష్టాలు వచ్చినప్పుడు కూడా అందరూ పంచుకోవాలి. ఇది నా వ్యక్తిగత ఆస్తి కాదు. బైలాస్ నందలి నిబంధనల మేరకు నిధులు సేకరించాను. సొసైటీ శాశ్వత అభివృద్ధి కొరకు ఇటు తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్‌లో సొసైటీ పేరున ఆస్తులు కొనడమైనది. వ్యక్తిగతంగా నా పేరు మీద ఆస్తులు లేవు. ఒకటో రెండో మా తాత ముత్తాతల నుంచి వచ్చినవి, నా కష్టార్జితం ద్వారా వచ్చినవి వున్నాయి.సొసైటీకి నా స్వంత డబ్బు చాలా పెట్టుబడి పెట్టాను. ఒకరకంగా నేను కూడా బాధితుణ్ణే. తెలిసీ తెలియని వయసు పిల్లలు కదా! కొంత సమయం పడుతుందని విధులు సరిగ్గా నిర్వహించకపోయినా.. వాళ్లను మోటివేషన్ చేసుకుంటూ మూడు సంవత్సరాలు కూర్చోపెట్టి జీతాలు ఇవ్వడమైనది. మొదటి లాక్‌డౌన్ సమయంలో మూడు నెలలు అందరికీ జీతాలు ఇవ్వడమే కాకుండా పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ.లు చెల్లించడమైనది. ఇందులో ప్రోటోకాల్ ప్రకారం మొత్తం ఏడు మంది జోనల్ మేనేజర్లకు, కొంతమంది రీజనల్ మేనేజర్లకు, కొంతమంది సీనియర్ ఉద్యోగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడమైనది. ఈ ప్రబుద్ధుల ద్వారానే ఎక్కువ నిధులు తప్పుదారి పట్టాయి. సొసైటీ ఐదవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన తరువాత కరోనా సెకండ్‌వేవ్ సమస్యతో పాటు అవినీతి ఉద్యోగుల ద్వారా నిధులు సొసైటీకి సమకూరకపోవడంతోపాటు ఇచ్చిన ఋణాలు వసూలు కాకపోవడం వల్ల సమస్యలు వచ్చాయి. సమస్యల నుంచి బయటపడడానికి ఆలోచిస్తున్న సమయంలో దోచుకున్న డబ్బు వారికి భద్రంగా వుండాలని బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, అవినీతి సీనియర్ ఉద్యోగులు, జోనల్ మేనేజర్లు ఒక వ్యూహం ప్రకారం వ్యక్తిగతంగా నా మీద బురదజల్లుతూ.. మీడియాకు తప్పుడు సమాచారం ఇస్తూ.. సిండికేట్‌గా ఏర్పడిన ఉద్యోగులు వంద నుంచి రెండువందల మంది లేనిపోని ధర్నాలు చేసి నానా యాగీ చేశారు. ఈ సమస్యలను బూచిగా చూపించి పోలీసులే కార్యాలయాలను సీజ్ చేశారు. ఇందువల్ల నిజాయితీ ఉద్యోగులు రెండువేల మంది బజారున పడ్డారు. వందలాదిమంది కస్టమర్లు లబోదిబోమంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం సీజ్ చేసింది. ఇందుకు తెలంగాణ ప్రభుత్వం బాధ్యత వహించాలి. అందుకే... నేను సీబీఐ విచారణ కోసం డిమాండ్ చేశాను. సొసైటీ తరపున ఆస్తులు భద్రంగా కాపాడుతున్నామంటే... ఎందుకోసం? నిజాయితీ ఉద్యోగుల కోసం, సొసైటీ పరిరక్షణ కోసం అనే విషయం మరిచిపోకూడదు. తెలంగాణ ప్రభుత్వం నందు భాగస్వాములుగా వున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, న్యాయమూర్తులు కూడా ముద్ర సొమ్ము మెక్కారు కదా! మరో విచిత్రమేమిటంటే... సాక్షి పత్రికకు సుందరయ్య విజ్ఞానకేంద్రం కంట్రిబ్యూటర్‌గా కొనసాగుతున్న కె.నర్సింహా వేరేవాళ్ల ద్వారా ఆరు లక్షల పెట్టుబడి పెట్టించి వైస్ ఛైర్మన్ పదవి పొంది కొన్ని నెలలు 30 వేల ప్రకారం జీతం తీసుకొని పది లక్షలు ఋణం పొంది ఆ తరువాత ఐదు లక్షల నగదు, ఇతర కోట్లాది రూపాయల డాక్యుమెంట్లు దొంగలించాడు. వీడి దొంగతనాల మీద, కబ్జాల మీద ఇతర అరాచక కార్యకలాపాల మీద చిక్కడపల్లి, ముషీరాబాద్, సూర్యాపేటల పోలీస్ స్టేషన్లతో పాటు జాతీయ మానవహక్కుల కమీషన్ నందు, తెలంగాణ మానవహక్కుల కమీషన్ నందు కేసులు నడుస్తున్నాయి. కేసీఆర్ దగ్గరకి, కేటీఆర్ దగ్గరకి తీసుకుపోతానని కొంత సొమ్ము మెక్కిన తెలంగాణ బీసీ కమీషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ గురించి, తన నియోజకవర్గంలో చాలా మందికి ఉద్యోగాలు కావాలని సొసైటీ గౌరవ సలహాదారుల హోదాలో సిఫార్స్ లేఖలు రాసి కూతురుని, అల్లుడిని ఇందులో చేర్పించిన కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గురించి (వీరి కుటుంబం నుంచి ఐదు కోట్లు రావాలి), ప్రధాన న్యాయసలహాదారులుగా ఉచితంగా సేవలు అందిస్తానని చిలకపలుకులతో వచ్చి 20 లక్షలు దోచుకున్న జస్టిస్ బి.చంద్రకుమార్ గురించి, తెలంగాణ మానవహక్కుల కమీషన్ ప్రచార సభ్యునిగా బాధ్యతలు కల్పిస్తామని కమీషన్ అభివృద్ధికి పది లక్షలు తీసుకున్న ఛైర్మన్ జస్టిస్ జి.చంద్రయ్య, జ్యుడీషియల్ కమీషన్ మెంబర్ ఎన్. ఆనందరావుల గురించి ఎవరూ ఏమీ మాట్లాడకపోవడం చాలా బాధాకరం. ఇలాగే... కల్వకుర్తి సాక్షి విలేకరి తన బంధువు అయిన కవిత అనే అమ్మాయికి ఉద్యోగం కోసం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా లేఖ తెచ్చి అచ్చంపేటలో ఆ మహాతల్లి విధులు నిర్వహిస్తూ పది లక్షలు దుర్వినియోగానికి పాల్పడింది. మరికొంతమంది సాక్షి విలేకర్లు కరోనా ప్యాకేజీ కోసం, ఇంకా ఇతరత్రా విరాళాల కోసం వచ్చి ముద్ర సొమ్ము తీసుకెళ్లారు. చిల్లర కాసుల కోసం మార్కెట్‌లో ఎక్కడా కనిపించని ఆదాబ్ హైదరాబాద్ పత్రిక వెధవలు కూడా బాగా బ్లాక్‌మెయిల్ చేశారు. ఈ రోజు సాక్షి పత్రికకు వివరణ పంపించాను. ఏ పేజీలో ప్రచురించారో అదే పేజీలో అదే స్పేస్ నందు నా వివరణ వేయాలని కోరాను. లేనిచో.. వెయ్యి కోట్లు పరువునష్టం దావా వేస్తానని హెచ్చరించాను.లోకాయుక్తనందు, జాతీయ వినియోగదారుల ఫోరంనందు తెలంగాణ ప్రభుత్వం నుంచి వందకోట్లు పరిహారం కోరుతూ పిటీషన్లు వేశాను. ఇందులో లోకాయుక్త జూన్ 15న కేసు విచారించనున్నది. కేసు నెం.319/2022. సొసైటీ ప్రారంభం నుంచి నిన్నమొన్నటివరకు ఓయూ సంఘాల పేర్లతో, కుల సంఘాల పేర్లతో, అధికార పార్టీ నాయకుల పేర్లతో, ఇతర రాజకీయ నాయకుల పేర్లతో ఆంధ్రా, తెలంగాణ అనే బేధాభిప్రాయంతో ఎంతో మంది బ్లాక్‌మెయిల్ చేశారు. సిఫార్సుల ద్వారా వచ్చిన ఉద్యోగులు డ్యూటీలు చేయకుండా జీతాలు కావాలని డిమాండ్ చేస్తే ఏమనాలి ? అందుకే నాలో నిజాయితీ వున్నందున ఏ విచారణకైనా సిద్ధమని అందరికీ తెలియజేయడమైనది.

– ఛైర్మన్